## Yuva - by Mani Ratnam

Back

| | |
|---|---|
| Language | : Telugu |
| Music Director | : AR Rahman |
| Lyric Writers | : Veturi |
| Singers | : AR Rahman, Sankar Mahadevan, Lukcy Ali, Karthik, Adnan Sami, Blaze, Tanvi, Sunitha Parthasarathy, Madhu Sree, Sujatha |
| Actors | : Madhavan, Surya, Trisha, Meera Jasmine, Siddharth, Esha Deol |
| Director | : Mani Ratnam |
| Reviewer | : Vishnu |

"అమృత" చిత్రం తరువాత మణిరత్నం తెలుగు, తమిళం, హిందీ భాషలలో రూపొందిస్తున్న చిత్రం "Yuva". మణిరత్నం రెగ్యులర్స్ అయిన AR రహమాన్, వేటూరి ఈ చిత్రానికి కూడా పని చేసారు. లోగడ ఇళయరాజా తో "మౌనరాగం", "గీతాంజలి", "ఘర్షణ", "అంజలి", "దళపతి" తదితర మ్యూజికల్ హిట్స్ ని, ఆతరువాత AR రహమాన్ తో "రోజా", "బోంబే", "Dil Se", "సఖి" తదితర చిత్రాలని



రూపొందించిన మణిరత్నం సినిమాలలో సంగీతం అంటే ప్రేక్షకులలో చాలా పెద్ద అంచనాలు వుంటాయి. ఆ అంచనాలని ఏ మాత్రం అందుకోలేకపోయింది ఈ "Yuva" ఆల్బం. ఇంకా చెప్పాలంటే, మొదటి చిత్రం "పల్లవి-అనుపల్లవి" నుంచి మణిరత్నం తీసిన చిత్రాలన్నింటిలోనూ సంగీత పరంగా అధమ స్థాయి ఈ చిత్రానిదే.

మెలొడీ అనేది వెతికి చూసినా కనపడని (వినపడని) ఈ ఆల్బం లో ఆద్యంతం వినిపించేది టెక్నో బీట్స్. మొదటి హియరింగ్ లో ఏ ఒక్క పాట కూడా ఆకట్టుకోదు. వినగా వినగా ఒకటి రెండు పాటలు మాత్రం ఫరవాలేదు అని అనిపిస్తాయి.

### Hey Goodbye Priya (5/10)

సునీతా సారథి గాత్రం తో ప్రారంభమవుతుంది ఈ పాట. మెల్లగా గుసగుసలాడుతున్నట్టు లో-పిచ్ లో ఆవిడ పాడిన విధానం, ఆవిడ పాడిన లైన్స్ కి కంపోజ్ చేసిన ట్యూన్ బాగున్నాయి. మిగతా పాట ఒక ఫ్లో అంటూ లేకుండా నానా కంగాళీ గా సాగుతుంది. "నీవెవరో" అంటూ శంకర్ మహదేవన్ హై-పిచ్ గానం మాత్రం పల్లవి లో బాగున్నా, చరణం లో తేలిపోయింది. లకీ ఆలీ హమ్మింగ్ పాటకు ఏ మాత్రం దోహదం చేయదు. కార్తీక్ కి పాడడానికి స్కోప్ లేదు. ఈ పాటలో ఒక లైన్ "ఇది పనిలేని పాట" అంటూ సాగుతుంది. వేటూరి సెటైరికల్ గా రాసారా? చివరలో బేక్ గ్రౌండ్ లో వచ్చే పియానో బిట్స్ అస్సలు సూట్ అవ్వలేదు. మొత్తం మీద, కొన్ని బిట్స్ మాత్రమే బాగున్న ఈ పాట, వినగా వినగా ఆకట్టుకోవలసిందే.

### Jana gana mana (7/10)

AR రహమాన్ హిందీ ఆల్బం "Tehzeeb" లో "khoyee khoyee" పాటలోని బీట్ ని పోలిన బీట్ తో ప్రారంభం అవుతుంది ఈ పాట. Inspirational లిరిక్, సినిమా లో సిట్యుయేషనల్ సాంగ్ కావచ్చు. ARR పాడిన "O yuva yuva" అన్న ఒక్క బిట్ మినహాయిస్తే మిగతా పాటకి ఒక ఫ్లో కానీ, ఆకట్టుకునే ట్యూన్ కానీ లేవు. ఆ ఒక్క బిట్ కోసం మిగతా పాట అంతా భరించగలగాలి! కార్తీక్ గాత్రం రణగొణ ధ్వనులలో కలిసిపోయింది. ఆ శబ్ద కాలుష్యం లో లిరిక్ అర్థం చేసుకోవడం దుస్సాధ్యం!

Deham teeri (8/10)

ఈ ఆల్బం లో బెస్ట్ పాట ఇది. చక్కటి టెక్నో కంపోజీషన్. ఈ పాటలో అన్నిటికంటే ఎక్కువగా ఆకట్టుకునేది బేస్ బీట్. ఆ తరువాత లిరిక్. "Haiku" style లో సాగే ఈ లిరిక్ తమిళ వెర్షన్ లో బాగుంది. కానీ తెలుగు అనువాదం తో ఆ ఇంపాక్ట్ లేదు. పాట చివరి భాగం అంతా ఆలాపనల తో సాగుతుంది. ARR గాత్రం లిరిక్ వున్నంత వరకూ ఫరవాలేదు, కానీ ఆలాపనలలో భరించడం కష్టం. సునీత సారథి గాత్రం బాగుంది.

Sankuratri kodi (4/10)

సంగీత సాహిత్యాల పరంగా ఏ ప్రత్యేకతా లేని అతి సాధారణ పాట ఇది. పాడింది మధుశ్రీ. ఆపిడ సాధనా సర్గమ్ ని అనుకరించినట్టు అనిపించింది. ఈ ఆల్బం లో టెక్నో బీట్స్ లేని పాట ఇది ఒక్కటే. అయినా మెలొడీ మాత్రం శూన్యం! పల్లవి, చరణం, interludes ఏవీ కాచీ గా లేవు. ARR గాత్రం interludes కి మాత్రమే పరిమితం.

Vachinda vegam (5/10)

పూర్తిగా టెక్నో బీట్స్ వాడినప్పటికీ శబ్ధ కాలుష్యం లేని పాట ఇది. అద్నాన్ సామి గాత్రం హిందీ పాటలకయితే ఫరవాలేదు కానీ ఆయన తెలుగు లో పాడితే భరించడం కష్టం. ఈ పాటకి ప్రధాన లోపం ఆయనే! మరో వైపు సుజాత మెలోడియస్ వాయిస్ ఈ పాటకి ప్రధాన ఆకర్షణ. మిగతా పాటల లాగే, ఈ పాటలో కూడా అక్కడక్కడ బిట్స్ బాగున్నాయి. కానీ పాట లో ఫ్లో లేకపోవడం మరో పెద్ద లోపం. చరణం ట్యూన్ చప్పగా సాగుతుంది. వినగా వినగా ఆకట్టుకోవచ్చు. లీడ్ మ్యూజిక్ బాగుంది కానీ inturludes మాత్రం సాధారణం గా వున్నాయి.

Dole Dole (1/10)

పూర్తి టెక్నో ట్రాక్. "Shahin badir" దారుణ మయిన హమ్మింగ్ తో ప్రరంభ మవుతుంది. ఆ ధారుణ మయిన హమ్మింగ్ ని "Dol Dol ma pe salaam namasthe" అంటూ సాగే Blaaze rap నీ, percussions, trombone, మరికొన్ని ఎలెక్ట్రోనిక్స్ బీట్స్ నీ కలిపి ఒక లూప్ లో పడేసి ప్లే చేసినట్టు గా సాగుతుంది ఈ మ్యూజిక్ బిట్. దీన్ని ఎన్నిసార్లు విన్నా ఆకట్టుకోవడం కష్టమే!

మణిరత్నం, ARR కాంబో కి వున్న క్రేజ్ వలన ఈ ఆల్బం హాట్ కేక్ లాగ అమ్ముడవుతోందని సమాచారం! హైప్ ఎక్కువ, longevity తక్కువ అయిన ఈ ఆల్బం కొన్నవాళ్ళని (ARR వీరాభిమానులని మినహాయిస్తే) పూర్తిగా నిరాశ పరుస్తుంది. తినగా తినగా వేము తీయగనుండు అన్న నానుడి మీకు గుర్తు వుండే వుంటుంది. ఈ ఆల్బం లో పాటలు కూడా ఒక పాతిక సార్లు వింటే మీకు నచ్చొచ్చేమో! అంత టైమ్, ఓపిక ఎవరికయినా వుంటే ప్రయత్నించండి